విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 01, జనవరి 2023

విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - యాడికి : (పెద్దవడుగూరు) పెద్దవడుగూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో శనివారం సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వెంకటరమణ యాదవ్, విశాలాంధ్ర విలేఖరి ఫరూక్ ఆధ్వర్యంలో విశాలాంధ్ర 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశా లాంధ్ర జాతీయ దినపత్రిక 70 సంవత్సరాలుగా నిరుపేద, బడుగు, బలహీన, కర్షక, వ్యవసాయ కూలీల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో నిరంతరం ప్రజాపక్షాన నిలబడ్డ విశాలాంధ్ర దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలోఏ ఐ టి యు సి మండల అధ్యక్షు డు హుస్సేన్ పీరా, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి, సిపిఐ నాయకులు సీనియర్ నారాయణస్వామి, సిపిఐ నాయకులు ముత్యాల రెడ్డి, నాగేంద్ర, క్రిష్టపాదు అల్లాప్రకాష్, శేష గోపాల్, వెంకట్‌రాముడు, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని శివాలయం వద్ద విశాలాంధ్ర నూతన సంవత్సర 2023 క్యాలెండర్‌ను వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచ్ కాసా చంద్రమోహన్, రాయలచెరువు వైసిపి సమన్వయకర్త తలారి నాగేష్, సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, వార్డు సభ్యులు గుంత తిరుపతి మండల జనసేన అధ్యక్షులు కోడి సునీల్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద బడుగు, బలహీన వర్గాలు కర్షకులు కార్మికులు వ్యవసాయ కూలీలు కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలబడ్డ విశాలాంధ్ర జాతీయ దిన పత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఎంపీటీసీలు వెంకట నాయుడు, రామ్మోహన్ కో ఆప్షన్ సభ్యులు వేములపాడు షేక్షావలి, యూత్ నాయకులు జూటూరు మహమ్మద్, రబ్బాని, వార్డు సభ్యులు రామచంద్ర, బాల పెద్ద, వైసిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండారు రాఘవ సుబ్బారావు, రంగా, రవి, విశాలాంధ్ర విలేఖరి ఫరూక్ పాల్గొన్నారు.

జిల్లా హాకీ జట్టుకు పాల్తూరు బాల బాలికలు ఎంపిక

విశాలాంధ్ర - విడపనకల్లు : మండల పరిధిలోని ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రీడాలో భాగంగా జిల్లా హాకీ అండర్ 14 అండర్ 17 విభాగాల్లో బాలబాలికలు ఎంపిక చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు నుండి అనేక పాఠశాల నుండి అనేకమంది హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఎంపిక చేయడం జరిగింది. ఈ రెండు విభాగాల్లో పాల్తూరు పాఠశాల నుండి 12మంది జట్టుకు ఎంపిక చేశారు. అండర్ 17లో పాల్గొన్న అభిషేక్ శశిధర్ సుధాకర్ అండర్ 17లో బాలికలు మేఘన భాను గీత అండర్ 14తో బాలురులు కుమార్ స్వామి నందు కిషోర్ అండర్ 14తో బాలికలు శశికళ పద్మ ప్రియాంక ఉన్నారు. మీరు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా పాల్గొంటారని తెలిపారు. ఈఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వమంగళం, ఉపాధ్యాయుల బృందం క్రీడాకారులను అభినందించారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులకు శ్రీనివాసులు కృషి కొనియాడారు. క్రీడాకారులు భవిష్యత్తులోజాతీయస్థాయికిఎదగాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - డి.హీరేహాళ్ : మండలకేంద్రం నుండి సిద్దాపురం, సిద్దాపురం తాండ, మలపనగుడి గ్రామాల్లో ఉన్న విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని శనివారం వైయస్ఆర్‌సిపి మండల కన్వీనర్ వన్నూరుస్వామి కర్నాటక రస్తేసారిగ సంస్థ డివిజనల్ ట్రాఫిక్ ఆఫీస్ ఛ్యామ్‌రాజ్‌ను కోరారు. ఈ సందర్భంగా ఆయన బళ్లారిలోని కర్నాటక రస్తేసారిగ కార్యాలయంలో ఆయన్ను కలిసి మాట్లాడారు. విద్యార్థులు చదువుకోవడానికి హీరేహాళ్ మండలం నుండి పలు గ్రామాల నుండి కర్నాటక బళ్లారి వస్తుంటారని కావున విద్యార్థులకు పాఠశాల సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం ట్రాఫిక్ ఆఫీసర్ మాట్లాడుతూ మీ మండల కేంద్రానికి వచ్చి రస్తాను పరిశీలించి విద్యార్థులకు, ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాజారకల్లు సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, విలేఖరి మర్రిస్వామి, కాంతారావు, ఓబుళాపురం సర్పంచ్ మల్లికార్జున, గొడిశెల పల్లి రాళ్ల తిమ్మారెడ్డి, బోయ నాగ, కల్యం సురేష్, నాగరాజు, మలపనగుడి సర్పంచ్ రుద్రేష్, పులకుర్తి చంద్ర, ఓబుళాపురం గాదిలింగ, పులకుర్తి పరమేష్, బసవన్నగౌడ, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

విశాలాంధ్ర - ఉరవకొండ : విడపనకల్లు మండల కేంద్రంలోని టీడీపీ నేతలు, కార్యకర్తలు అధికార వైఎస్సార్‌సీపీలో చేరారు. శనివారం ఉరవకొండలోని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి.నింబగంటి ఓబులేసు, అది, సురేష్, చంద్రాయుడు, ఆనంద్, గునక నాగరాజు, రామాంజనేయులు, వన్నూరుస్వామి, బాలాంజినే యులు, చంద్ర, రామాంజనేయులు, దాదు, పాల్తూరు మల్లికార్జున తదితరుల పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు వైస్సార్సీపీ లోకి చేరుతున్నారన్నారు. కొత్త, పాత అని తేడా లేకుండా అందరిని గుండెల్లో నిలువుకుని పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు. పార్టీ లోకి చేరిన వారు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బసన్న, జెడ్పిటిసి హనుమంతు,మాజీ జెడ్పిటిసి తిప్పయ్య, నాయకులు కరణం భీమరెడ్డి,హావలిగి భరత్ రెడ్డి,విడపనకల్లు సుంకన్న, దేశాయి సిద్దు, గిరిబాబు,మండల కో అప్షన్ సభ్యుడు లతీఫ్,ఆర్. కొట్టాల సర్పంచ్ జయసింహ, విడపనకల్లు పిఏసీఎస్ చైర్మన్ శ్రీరాములు, టీ. వీరన్న,బెస్త ఎర్రిస్వామి, లింగన్న, ఉమాశంకర్, ఓబులేసు, ఉరవకొండ ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపీపీ నరసింహులు, పట్టణ కన్వీనర్ బ్యాంక్ ఓబులేసు,కురుబ, ఎంబిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు గోవిందు, జోగి వెంకటేష్, ఉప సర్పంచ్ వన్నప్ప,వక్ఫ్ బోర్డు మెంబర్ మీరంబాషా,ఉరవకొండ పిఏసీఎస్ చైర్మన్ వడ్ల షేక్షావలి, ఓబన్న, రాకెట్ల అశోక్ కుమార్, చాబల నారాయ నప్ప,చాబాల సర్పంచ్ మల్లెల జగదీష్,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఉప కేంద్రం తనిఖీ

విశాలాంధ్ర - తాడిపత్రి : పెద్దవప్పూరు మండలంలోని జూటూరు ఆరోగ్య ఉప కేంద్రంను శని వారము వైద్యాధి కారి డాక్టర్ ఎ.కళ్యాణ్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. మొదటగా హాజరు పట్టిక మూమెంట్ రిజిస్టర్ ఎన్సిడి, సిడి స్క్రీనింగ్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరించి వైద్యం అందించి మందులు పంపిణీ చేయాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. క్రమం తప్పకుండా గర్భవతులకు, బాలింతలకు వ్యాక్సిన్ పంపిణీ చేయాలన్నారు. హెల్త్ సూపర్వైజర్ చిన్నకంబయ్య హెల్త్ ప్రొవైడర్ సుష్మా లత ఆరోగ్య కార్యకర్త నగిన ఆశా కార్యకర్త రామాంజనమ్మ పాల్గొన్నారు.

ల్యాండ్ సర్వే కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - ఉరవకొండ : ఉరవకొండ మండలంలోని చిన్న ముష్టురు గ్రామ సమీపంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆఫీస్ ఆటోమేషన్ మరియు ల్యాండ్ సర్వేయింగ్ కోర్సులు కోసం దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ అశ్రాఫ్ అలీ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత అయిన ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల తొమ్మిదవ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ కోర్సులకు ఎంపికైన వారికి కళా శాలలో నాలుగు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, అయితే 6వేల రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉంటుంద న్నారు. కోర్సులు పూర్తి చేసుకున్న వారికి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ శిక్షణ కార్యాలయం వారు పరీక్షలు కూడా నిర్వహిం చడం జరుగుతుందని, ఇందులో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు కూడా మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కోర్సును పూర్తి చేసుకున్న వారికి ఉపాధి,ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కోర్సులకు ఎంపికైన వారికి జనవరి 17 నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కోర్సు కు సంబంధించి ఎవరికైనా సందేహాలు ఉంటే కళాశాలలోని ఆఫీస్ ఆటోమేషన్ కోఆర్డినేటర్ జి. సురేష్, ల్యాండ్ సర్వేయింగ్ కోఆర్డినేటర్ పి. రామానాయుడులను సంప్రదించాలన్నారు.

అఖిలపక్ష సమావేశానికి తరలి వెళ్లిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర - బొమ్మనహాల్ : కర్నూలులోని కార్మిక, కర్షక భవనంలో శనివారం జరిగిన సమావేశానికి బొమ్మనహాల్ మండలం నుండి తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశు లు, అధికార ప్రతినిధి ఎస్పి నాగరాజు సమావేశంలో పాల్గొన్నారు. అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాలలో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి అన్నారు. కల్తీ పత్తి విత్తనాలు అకాల వర్షాలతో నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని, కల్తీపత్తి విత్తనాల సరావర చేసిన విత్తన కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతు కు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారం అందించాలని డిమాండ్ చేసినట్లు కేశవరెడ్డి తెలిపారు. తెలుగు యువత నాయకులు కావలి రాము, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీరు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర - విడపనకల్లు : ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములోని ప్రధాన సమావేశం నిర్వహించారు. అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన 1వ (ఆర్థిక మరియు ప్రణాళిక స్థాయి సంఘం) మరియు 7వ (పనుల స్థాయి సంఘం) స్థాయి సంఘ సమావేశము నిర్వహించడం జరిగినది. ఈ సమావేశంలో విడపనకల్లు మండల జడ్పిటీసి హనుమంతు మండల పరిధిలోని ప్రధానంగా పలు సమస్యలను జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ సంబంధి ంచిన అధికారులకు సమస్యలను వివరించారు. ముందుగా విడపనకల్లు మండలంలోని సత్యసాయి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ఫిల్టర్ బెడ్లను 75లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని, వాటికీ సంబంధించిన టెండర్లు పిలిచి పనులు ప్రారంభిం చాలని, వచ్చే వేసవికాలనికి గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, అదేవిధంగా హావలిగి గ్రామం నుండి డొనేకల్ వరకు రైతులు సాగు చేస్తున్న పంట పొలాలకు వివిధ పిల్లకాలువలు ఉన్నాయని, వాటికీ లో జంగ్లీ క్లినిక్ ద్వారా తొలగింపు చేసి నీటి శాతాన్ని అధికారులు పెంచాలని అధికారులకు సూచించారు. మండలం లోని వివిధ గ్రామాల్లోని సిసి రోడ్ల ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్యలు లేకుండా చూడాలని వారు పలు సమస్యలను లేవనెత్తారు. వీటన్నిటికీ అధికారులు నెలలోపు నివేదిక తయారు చేసిసమస్యలకు పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమబాలికల వసతి గృహం నందు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి చిరంజీవి కేక్ కట్ చేసి ముందస్తు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులందరూ కూడా మంచి చదువుకొని విద్యార్థులకు ఉన్న సమస్యలను కూడా పరిష్కరించుకున్న విధంగా ఏఐఎస్ఎఫ్ చేసే భాగస్వాములు కావాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. నియోజకవర్గ కార్యదర్శి వెంకట్ నాయక్ ఆర్గనైజింగ్‌కార్యదర్శివినోద్‌కుమార్,పట్టణ కార్యదర్శి చంద్ర, సహాయకార్యదర్శిచిన్ని,షేక్షావలిరాజుతదితరునాయకులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో అనారోగ్యాలు దూరం

విశాలాంధ్ర - రాప్తాడు : పరిసరాల పరిశుభ్రతతో అనారోగ్యాలు దూరమవుతాయని రాప్తాడు జెడ్పీటీసీ పసుపుల హేమావతి తెలిపారు. ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా శనివారం మరూరు గ్రామంలో పర్యావరణం, పరిశుభ్రతపై ప్రజలకు అవ గాహన కల్పించారు. అనంతరం రహదారలరులపై చెత్తను శుభ్రం చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతను అలవరచుకో వాలన్నారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీబీఆర్.శర్మ, చైర్మన్ బీ.వీ.క్రిష్టారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవీంద్రరెడ్డి, సర్పంచ్ ప్రభావతి, సీ.ఈ.ఓ ఆనందకుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సూర్యశేఖర రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎం. శ్రీనివాసులు నాయక్, పిడి రమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని రక్షించండి

విశాలాంధ్ర-యాడికి : మండల పరిధిలోని రాయల్ చెరువు గ్రామంలో ఆక్రమణకు గురైనా ప్రభుత్వ భూమి కాపాడాలని శనివారం తాసిల్దార్ అలెగ్జాండర్ కు టిడిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 258-ఎ,258-బి లో గల ప్రభుత్వ భూమిని రాయలచెరువు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించి వ్యవసాయ భూమిగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నాడని, కనుక సదరు ప్రభుత్వ భూమిని కబ్జాక గురి కాకుండా కాపాడాలని తాసిల్దార్ అలెగ్జాండర్ కు మాజీ ఎంపీపీ వేలురు రంగయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.తెలుగు యువత జిల్లాఆర్గనైజింగ్ సెక్రటరీ పరిమి చరణ్, జి.నాగమణి రెడ్డి, ఎం. రామ నాయుడు, నెట్టికంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

బిసి సంఘం అధ్యక్షుడిగా పట్నం నగేష్

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని చిన్న జిల్లాల గ్రామానికి చెందిన పట్నం నగేష్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులుగా ఆర్.కృష్ణయ్య సమక్షంలో వారి స్వగృహంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన జిల్లా కమిటీలు కూడా ప్రకటించారు. అనంతర పట్నం నగేష్ మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయనని, నిరంతరం బీసీల సంక్షేమం కోసం వారి సమస్యల పరి ష్కారం కోసం నియోజకవర్గ అధ్యక్షులుగా బోయ రామ్మోహన్ ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

విశాలాంధ్ర - ఉరవకొండ : నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంతోషంగా గడపాలని ఎమ్మెల్సీ వై. శివరామిరెడ్డి ఆకాంక్షించారు. శనివారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు సకాలంలో వర్షాలు పడి, పంటలు సమృద్ధిగా పండి ఆనందంగా ఉండాలని, వారికి ఆర్థికంగా కలిసి రావాలని కోరుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో బడుగు బలహీన, పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాల రూపంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి ఎంతో కృషి చేస్తున్నారని, ఈ నూతన సంవత్స రం కూడా సంక్షేమ ఫలాలు అందరికీ చేరి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలందరూ అభివృద్ధిలోకి రావాలని ఆయన కోరుతూ ప్రతి ఒక్కరికి 2023 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

బైకు దొంగతనం

విశాలాంధ్ర - బొమ్మనహాళ్ : మండలంలోని దర్గా హొన్నూరు గ్రామంలో షఫీ అనే వ్యక్తిది ద్విచక్ర వాహనం శనివారం తెల్లవారు జామున చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు. ఇంటి ముందు ఉన్న ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు బొమ్మనహాల్లి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపారు.

పవన్ కళ్యాణ్ ఆశయాల క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తాడిపత్రి : జనసేన పార్టీ కార్యాలయంలో శనివారము నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా 2023 నూతన సంవత్సర జనసేన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ లో అధ్యక్షుడు శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలను, సిద్ధాంతాలను అద్భుతంగా పొందుపరచి ప్రజలకు అర్థమయ్యేలా తయారు చేశారని అన్నారు. అనంతరం జనసేన పార్టీ తాడి పత్రి ఇన్చార్జ్ కదిరి శ్రీకాంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను జనసైనికులు నాలుగు మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. పట్టణ కమిటీ ఇన్చార్జ్ కే. నరసింహ చారి, యాడికి మండల ఇన్చార్జ్ సునీల్ కుమార్, పెద్దవడుగూరు మండల ఇన్చార్జ్ దూద్ వలి, గోపాల్, అయూబ్, మణికంత, కొండా శివ, నాగార్జున, అల్తాఫ్‌లు పాల్గొన్నారు.





విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 01, జనవరి 2023

జిల్లాలో ఈ ఏడాది నేరాలు గణనీయంగా తగ్గుముఖం

విశాలాంధ్ర - పుట్టపర్తి : సత్యసాయి జిల్లా గత ఏడాది కంటే ఈ ఏడాది నేరాలు ఘననీయంగా తగ్గాయని జిల్లా ఎస్ పి రాహుల్ దేవ్ సింగ్ తెలిపారు. శనివారం జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పి కార్యాలయంలో నేరాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్పి విలేకరులతో మాట్లాడుతూ, 2022లో పోలీసుల పనితీరు ప్రశంసనీయమన్నారు. అరాచక శక్తులపై ఉక్కు పాదం మోపుతున్నామని, శాంతి భద్రతలు విషయంలో చర్యలు తీసుకుంటున్నా మని, పటిష్ట మైన రోడ్డు భద్రత చర్యలు చేపడుతూ ప్రమాదాల నివారణకు గణనీయంగా కృషి చేశామన్నారు. హత్యలు హత్యాచారాలు గత ఏడాది కంటే తగ్గాయన్నారు. ఫోక్స్ కేసులు, ఎస్టి ఎస్సిలపై నేరాలు తగ్గాయని ప్రజలకు జవాబుదారీగా ఉంటున్నామన్నారు. ప్రజలు పోగొట్టుకున్న సొత్తులో 2.350కోట్లు జిల్లాలో రికవరీ చేశామన్నారు. మహిళా పోలీసుల ద్వారా మహిళల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టమన్నారు. జిల్లా ఇప్పటివరకు లాక్ అదాలత్‌లో 4277కేసులు పరిష్కరించామన్నారు. అక్రమ మద్యం, ఇతర నేరాలపై పట్టుకున్న 1599 వాహనాల వేలంలో 4.70కోట్లు ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందన్నారు.డయల్ 100 కు2002లో6286కాల్స్‌వచ్చాయన్నారు.కొత్తజిల్లాలోతక్కువ సమయంలోనే పేరేడ్ మైదానం సిద్ధం చేయడం జరిగిందన్నారు.

నూతన సంవత్సరం పేరుతో చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు : నూతన సంవత్సరం పేరుతో మద్యం తాగి అల్లరి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాలను హెూటళ్లను నిర్ణీత సమయానికి మూసివేయాలన్నారు. ప్రశాంతి నిలయం చుట్టూ ఎలాంటి హంగామా చేయరాదని నిషేధం విధించమన్నారు.బైకులలో హంగామా చేయరాదని, రహదారులను కేక్లు కట్ చేయరాదని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి రామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ పకడ్బందీగా జరగాలి

విశాలాంధ్ర - పెనుకొండ : మండలం పరిధిలోని గుట్టూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ తో కలిసి జిల్లా ఎన్నికల ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమముపై క్షేత్రస్థాయి పర్యటన భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుట్టూరు గ్రామంలోని మూడు పోలింగ్ స్టేషన్ పరిధిలో ఇప్పటివరకు జరిగిన ఓటరు నమోదు వివరాలను తెలుసుకున్నారు. అలాగే పలువురు గ్రామసులతో ఓటరు నమోదుపై ఏవైనా సందేహాలు ఉన్నాయా? అని అడుగగా ఏమియూ లేవని గ్రామస్తులు బదులు జవాబు తెలిపారు. అనంతరం జిల్లా ఎలక్ట్రోల్ రోల్ అబ్జర్వర్ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఒక వ్యక్తికే ఒక ఓటు మాత్రమే ఓటర్ జాబితాలో ఉండాలి. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ఓటరు జాబితా సవరణ జరగాలని సూచించారు. తాను ఇదివరకే రెండు దఫాల్లో పర్యటించి సూచించిన ఆదేశాలను అమలు చేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్తగా ఓటర్లుగా నమోదు చేయించడం లో బిఎల్ఓ లు కృషి చేయాలన్నారు. చనిపోయిన ఓటర్ల పేర్లు తప్ప ఎలాంటి పేర్లను నేరుగా జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. ఈఆర్వో ఓటరును వ్యక్తిగతంగా పరిశీలించిన తర్వాతనే తొలగించాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటు వేసేందుకు వచ్చిన వారి పేర్లు డబుల్ ఎంట్రీలుగా లేకుండా సరిచేసి జాబితా సిద్ధం చేయాలన్నారు. ఓటరు జాబితాలో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని డూప్లికేట్ తో పాటు పలుమార్లు జాబితా పేరు నమోదు ఆయన ఓటర్ తొలగింపు అంశాల్లో బిఎల్వోలు ఇంటింటా సందర్శించి వాస్తవ సమాచారం తో నిర్ధారించిన తర్వాతనే జాబితా సవరణ చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎనిమిదో తరగతి విద్యార్థులకు టాబ్ లను పంపిణీ చేశారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు- నేడు పనుల ద్వారా పాఠశాల్లో పునర్విస్తీకరణ పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్తిక్, కలెక్టరేట్ స్పందన తహసిల్దార్ గోపాలకృష్ణ, తాహసిల్దార్ స్వర్ణలత, జడ్పిటిసి శ్రీరాములు ,హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర-తలుపుల: మేజర్ పంచాయతీ పరిధిలో ఉబ్బరవాండ్ల పల్లి

గవర్నమెంట్ హైస్కూల్లో నిర్వహించినటువంటి జగనన్న విద్యా కానుక కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థినిలకు విద్యార్థులకు ట్యాబుల పంపిణీ జరిగింది. అదేవిధంగా తలుపుల ప్రధాన హై స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తలుపుల ఎంపిపి రఫీ నాయక్, తలుపుల మాజీ సర్పంచ్ బి. సూర్యనారాయణ రెడ్డి, తలుపులు ఉప సర్పంచ్ డీకే బాబు, రిటైర్డ్ ఉపాధ్యాయులు టోపీ రమణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు తదితర విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - చిలమత్తూరు : మండల పరిధిలోని కోడూరు గ్రామంలో శనివారం నియోజకవర్గం ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ చేతుల మీదుగా కోడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం క్యాలెండర్లను కోడూరు సింగిల్ విండో అధ్యక్షులు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కమిటీ సభ్యులకు, ప్రజలకు క్యాలెండర్లు వంపి ణీ చేశారు. సింగిల్ విండో డైరెక్టర్లు శివారెడ్డి సజ్జప్ప, మాజీ డైరెక్టర్లు కృష్ణారెడ్డి అశ్వర్థప్ప, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, గిరిధర్ రాజు, సి.రమేష్, నర్సారెడ్డి, స్టోర్ డీలర్లురఫీ, ఈ.కుమార్, శంకర్ రెడ్డి, నరేష్‌రెడ్డి, సచివాలయం-2 కన్వీనర్ కృష్ణారెడ్డి, సూర్యనారాయణరెడ్డి,నరసింహారెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాలు వేలం

విశాలాంధ్ర- తలుపుల : స్థానిక పోలీస్ స్టేషన్ నందు పలు కేసుల్లో పట్టుబడిన 11 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో వేలంపాట వేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రామ్మోహన, స్థానిక ఎస్సై ముక్బుల్ భాష మాట్లాడుతూ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన ఈ వాహనాలు ను వేలం వేగా మొత్తం రెండు లక్షల 43 వేల 965 రూపాయలు దీనిలో జీఎస్టి 37వేల రెండు వందల 15 రూపాయలు జీఎస్టి కి పోవడం జరిగిందని, ఒక కారు ఈ వేలం పాటలో ఎవరు ఆసక్తి చూపించలేదు అధికారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జమిందార్ రవి క్రాంత్, రామకృష్ణ, కానిస్టేబుల్ వెంకట్రాంరెడ్డి, శ్రీకాంత్, సిబ్బంది, తలుపుల మండల ప్రజలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

విశాలాంధ్ర - అగళి : నూతనంగా ఎన్నికైన కమిటీ లు తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. సత్య సాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీసీ సెల్, ఎస్సీ సెల్ కమిటీలకు నూతనంగా ఎంపికైన ఆగళి మండల బీసీ సెల్ అధ్యక్షులుగా రాజగోపాల్ , బీసీ సెల్ ఉపాధ్యక్షులుగా పి. బ్యాడిగేరా నరేష్ బాబు అలియాస్ బుజ్జి అలాగే ఎసి సెల్ అధ్యక్షులుగా భూతరాజు, ఉపాధ్యక్షులుగా నాగరాజులను పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. ఈ పదవులు మాకు రావడానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, అగలి జడ్పిటిసి ఉమేష్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, కన్వీనర్ కుమార్ స్వామి, క్లస్టర్ ఇంచార్జ్ శివన్న, ఆగళిమండల తెలుగుదేశం కార్యకర్తలకు అందరికీ వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, రోళ్ళ మండల పార్టీ అధ్యక్షులు దాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ను కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అయ్యప్ప స్వామి పై అనుచిత వాక్యాలు చేసిన బైరి నరేష్ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ శనివారం సాయంత్రం అయ్యప్ప స్వామి భక్తాదులు, విశ్వహిందూ పరిషత్ వారు అధిక సంఖ్యలో పట్టణంలో పలు వీధుల గుండా బ్యాలెన్స్ చేతన బట్టి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం గురుస్వామి విజయ్ కుమార్, విశ్వహిందూ పరిషత్ జిల్లా చైర్మన్ పులిచెర్ల వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. నిరసన నినాదాలతో పట్టణ పురవీధులు దద్దరిలాయి. అనంతరం గురు స్వామి విజయ్ కుమార్, వేణుగోపాలు మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే ఇటువంటి అనుచిత వాక్యాలు ఎవరూ చేయలేదని, నేడు అయ్యప్ప స్వామి మహిమలు ప్రపంచమంతా చాటాయని, మనోభావాలు దెబ్బతీసే విధంగా నరేష్ మాట్లాడం పట్ల తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నేడు దేశవ్యాప్తంగా అయ్యప్ప స్వామి భక్తాదులు కేరళకు వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో స్వామివారిని దర్శించుకుంటూ సుఖశాంతులతో ఉన్నారని, అటువంటి అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. నరేష్ పై కఠిన శిక్షలు జరపకపోతే భవిష్యత్తులో ముందు నిరసన కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఇటువంటి వారిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా దృష్టి పెట్టి, కఠినంగా శిక్షించే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆర్డీవో తిప్పే నాయకు వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యంకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 500 మందికి పైగా అయ్యప్ప స్వామి భక్తులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విశాలాంధ్ర - నల్లచేరువురూరల్ : భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్ అయ్యప్ప స్వామి పై అనుచిత వాఖ్యలు చేసారంటూ గురుస్వామి రొద్దం మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారంనల్లచేరువు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గురుస్వామి మాట్లాడుతూ మతాలను రెచ్చగొట్టేలా బైరి నరేష్ చేసిన వ్యాఖ్యలు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశం సర్వ మతాలకు స్థానం కల్పించిన దేశమని, ఎవరి సిద్ధాంతాలు వారికి మాత్రమే ఉండాలని, మరో మతాన్ని కించ పరిచే విధముగా వ్యాఖ్యలు చేయడం సరికాదాన్నరు. బైరి నరేశ్ హిందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని, చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అయ్యప్ప భక్తులు గంగా, మహేష్, చెన్న, మధు, ఓబులేసు, ప్రసాద్, వెంకటరమణ, సీన,శీన వాసులు పాల్గొన్నారు.

రస్తా సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర - పెనుకొండ : రోద్దం మండలం చెరుకూరు గ్రామానికి సంబంధించిన నందమూరి కాలనీవాసులు అనుభవంలో ఉన్న రస్తాను జెసిబి యంత్రంతో తొలగించి వరి నాట్లు వేస్తున్న తలారి శీనప్ప, అనితమ్మ పై చట్టపరమైన చర్యలు తీసుకొని నిబంధనల మేరకు కాలనీ వాసుల స్వాధీన అనుభవం మేరకు రస్తా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా గత 4,5 రోజుల నుండి వివాదం నడుస్తున్న సంబంధిత తాహసిల్దారు వారు చర్యలు తీసుకోలేదు, విచారించి న్యాయం చేయాలని 50 మంది కాలనీవాసులు సబ్ కలెక్టర్ వారి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేసి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. స్పందించిన సబ్ కలెక్టర్ వారు వెంటనే సంబంధిత రెవెన్యూ అధికారులను విచారణకు పంపించి స్వయానా సబ్ కలెక్టర్ వారు కూడా రస్తాను ధ్వంసం చేసిన విషయంపై సందర్శించడం జరిగింది. పట్టాదారులు మరియు కాలనీ వాసులతో మాట్లాడుతూ కాలనీవాసులు అనుభవం మేరకు ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడంతో చట్టం ప్రకారం నియమ నిబంధనల మేరకు ఇరువర్గాలతో శాంతియుత చర్చలుజరిపి రస్తా సౌకర్యం ఏర్పాటు చేయాలని, వీలైనంత తొందరలో పరిష్కారం చేయాలని తహసిల్దారుకి ఆదేశించడం జరిగింది.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు సిద్ధం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో జనవరి రెండవ తేదీన ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించుకొను కార్యక్రమంలో భాగంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రమణ్యం ఉపాధ్యక్షులు, కుండా చౌదయ్య తెలిపారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ భక్తాదుల సహాయ సహకారాలతో ఆలయ ప్రాంగణమును ,వెలుపలి భాగమును వివిధ పూలమాలలతో చక్కగా అలంకరించడం జరిగిందన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున ఉత్తర ద్వార దర్శనం తెల్లవారుజామున రెండు గంటల 30 నిమిషాలకు, అదే విధంగా దక్షిణ ద్వారం మధ్యాహ్నం మూడు గంటలకు ఉంటుందని తెలిపారు. భక్తాదులందరూ కూడా కరోనా నియమ నిబంధనలు పాటించి, తప్పనిసరిగా మాస్కు ధరించి క్యూలో రావలసినదిగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వెంకటేశులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పేదరికం చదువుకు అడ్డురాదు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పేదరికముకు చదువు అడ్డుకాకూడదని, ప్రస్తుత ప్రభుత్వం చదువుపై ఎంతో మక్కువ చూపడం సంతోషదాయకంగా ఉందని కౌన్సిలర్లు నీలూరి వెంకటరాముడు, కే తా లోకేశులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం సంజయ్ నగర్ లోని మునిసిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు ప్రభుత్వము ఉచితంగా ఇచ్చిన ట్యాబులను కౌన్సిలర్ల చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యాశాఖకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించే ప్రతి ఒక్క విద్యార్థి చదువుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుంద`న్నారు. విద్యార్థులు కూడా వీటిని సద్వినియోగం చేసుకొని చదువులో బాగా రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో హెచ్ఎం ఉమాపతి, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బైమూతకరమణ, వైస్ చైర్మన్ నూర్జహాన్, విద్యార్థినీలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజల బాగోగులను పట్టించుకోని ప్రభుత్వం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : రాష్ట్ర ప్రజల బాగోగులను నేటి వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని పదవవాడు ఇంచార్జ్ కృష్ణాపురం జమీర్ అహ్మద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనలు మేరకు ఇదేం కర్మ అనే కార్యక్రమంలో భాగంగా పదవ వార్డులో వారు పర్యటించారు. అక్కడి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పదవవాడు ఇంచార్జ్ తోపాటు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వారు ఆరాధిస్తూ వారి కష్టాలను కడతేర్చేందుకు పరిటాల శ్రీరామ్ కృత నిశ్చయంతో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలే మద్దతు పలుకుతారని తెలిపారు. పదో వార్డ్ అధ్యక్షులు బుల్లెట్ శేష తెలుగు యువత సత్యసాయి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తిరుమలేష్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇర్షాద్, నియోజకవర్గం ఉపాధ్యక్షులు వినోద్, జనరల్ కార్యదర్శి హరి తో పాటు బిల్లే రామకృష్ణ, రమేష్, షాహిద్ బాబా పాల్గొన్నారు.

ట్యాబులు పంపిణీ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని చెర్లోపల్లి ఏపీ మోడల్ స్కూల్ నందు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ఉచిత ట్యాబ్ లు శనివారం ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జ్ షేక్ మహమ్మద్ ఇక్బాల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయలక్ష్మమ్మ, అశ్వర్థ రెడ్డి, వైస్ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ నాయక్, కొటిపి బసిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, సంతేబిదనూరు రాము, శశి కిరణ్ రెడ్డి, పాఠశాల సిబ్బందితో పాటు వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

దళితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : దళితులుగా మాకు న్యాయం చేయాలని కోరుతూ శనివారం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకుడు రమేష్ వినతిపత్రాన్ని అందజేశారు. వారు మాట్లాడుతూ మండల పరిధిలోని తుంపర్తి గ్రామం మల్లా కాలవ పొలంలో గల సర్వే నంబర్ 26-2 ఏ నందు 4.95 సెంట్ల స్థలములో దళితులుగా తాము ప్లాట్లు వేసుకున్నామని, కానీ జింకల తిమ్మక్క వారి వారసులు మా మీద ధర్మవరం సివిల్ కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. కోర్టు నుండి ఆర్డర్ అయ్యే వరకు ఎవరికీ కూడా పాస్ బుక్కులు ఐబీలు మార్చకుండా న్యాయం చేయాలని వారు కోరారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - బుక్కపట్నం : 2023వ సంవత్సర క్యాలెండర్ను ఎస్సై

నరసింహుడు శనివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగాఎస్ఐ మాట్లాడుతూ నిజాలను నిష్పక్షపాత్రంగా ప్రచురిస్తూ, పత్రికా రంగంలో తనదైన ముద్ర వేసుకొని నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ విశా లాంధ్ర దినపత్రిక తనదైన ముద్ర వేసుకొని సంచనాలకు మారుపేరుగా నిలుస్తుందిఅని తెలిపారు.క్యాలెండర్ ఆవిష్కరించిన వారిలో ఏఎస్ఐ రమణ, పోలీస్ సిబ్బంది,విశాలాంధ్ర విలేఖరిపవన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర- బత్తలపల్లి : విశాలాంధ్ర దినపత్రిక నూతన 2023 సం

క్యాలెండర్‌ను తెదేపా నాయకులు ఆవిష్కరించారు. ధర్మవరం నియోజకవర్గం తెలుగు రైతు సంఘం అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, రామానాయుడు, ప్రకాష్, సి.శ్రీనివాసులు, గొర్తి బాలయ్య, శశివర్ధన్, రామారావు తదితరులు కలిసి బత్తలపల్లిలో ఆవిష్కరించారు. అనంతరం చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న నిజాలను నిర్భయంగా విమర్శలు లేకుండా పత్రికలో వార్తలు వస్తున్నాయని కొనియాడారు. విశాలాంధ్ర యజమానానికి, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దినపత్రిక 50 సంవత్సరాలు పూర్తిఅయినప్పుడుకూడా దినాభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి

విశాలాంధ్ర - చిలమత్తూరు : మండల వ్యాప్తంగా, ప్రజలకు విజ్ఞప్తి అంటూ ఎస్సై శ్రీనివాసులు, డిసెంబర్ 31రాత్రి కొత్త సంవత్సరం సెలెబ్రేషన్స్‌లో భాగంగాఎవరు కూడా రహదారులపై కేక్ కటింగ్ వంటివి చేయకూడదు. హెూటల్స్, దుకా ణాలు, వ్యాపారస్తులు నిర్ణిత సమయంలోనే మూసివేయాలి, మద్యానికి అనుమతి లేని ప్రదేశాలలో మత్తు పానీయాలను సేవించిన, అందుకు ఏర్పాట్లు చేసిన వారి పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నేపథ్యంలో రహదారులపై వాహనాల తనిఖీ ఏర్పాటు చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించుట మరియు సైలెన్సర్ లేని వాహనాలు ఎక్కడ కనిపించిన సీజ్ చేయటం జరుగుతుందని, అనుమతి లేకుండా డ్యాన్సులు,ఆర్కెస్ట్రా, లాంటి సౌండ్ సిస్టం వాడరాదు. అనవసరంగా యువత మోటార్ వాహనాలపై రాత్రిపూట తిరగరాదన్నారు.

కౌన్సిల్ సమావేశంలో వాగ్వి వాదం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ కౌన్సిల్

సమావేశం శనివారం నగర పంచాయతీ కార్యాలయం నందు చైర్మన్ ఉమర్ ఫరూక్ అధ్యక్షతన నిర్వహించారు. అనేక పనులకు అజెండాలో ఉన్న అంశాలకు తీర్మానించారు. ఒకటవ వార్డు, మూడో వార్డు అభ్యరులు తెలుగుదేశం పార్టీ గెలుపొందిన ఆవార్డులలో అభివృద్ధి జరగడం లేదని అధికార పక్షం పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తోందని చైర్మన్ తో వాగ్వివాదం చేసిన మూడో వార్డు కౌన్సిలర్ శోభన్, సప్తగిరి చైర్మన్ సమాధానమిస్తూ అన్ని వార్డులను సమంగా అభివృద్ధి చేశామని, మీరు కావాలనే విమర్శిస్తున్నారని,ఇద్దరి మధ్య చాలా సేపు వాగ్వివాదం జరిగింది. కోఆప్షన్‌సభ్యుడు వెంకట్రామిరెడ్డి కలగజేసుకుని ఇద్దరికీ నచ్చ చెప్పారు. సప్తగిరి మరియు గీత మాట్లాడుతూ పక్షపాత ధోరణి ప్రదర్శి స్తూ నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తోందని అధికారపక్షంపై విమర్శల వర్షం గుప్పించారు.

ఘనంగా విశ్వదీప సేవా వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - ధర్మవరంటౌన్ : పట్టణములోని శాంతినగర్లో గల విశ్వదేపా సేవా సంఘం పదవ వార్షికోత్సవమును ముఖ్య అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ కంటి వైద్యాధికారి నర్సిములు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. కేకును కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ నరసింహులు మాట్లాడుతూ విశ్వదీప సేవా సంఘం 10 సంవత్సరాలుగా పేద ప్రజలకు, పేద విద్యార్థులకు, వివిధ రంగాల వారికి ఎనలేని సేవలు చేసి ఎంతో గుర్తింపు పొందడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా విశ్వదేవ సేవా సంఘం వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి సంఘం యొక్క ఆవశ్యకతను వివరించారు. డాక్టర్ నరసింహులు ఘనంగా సన్మానించారు. కార్యదర్శి టిసి శేఖర్ రెడ్డి, దాసరి బాబు, ప్రభాకర్ రెడ్డి, మాధవ, ఓబులయ్య, కేశవరెడ్డి మధు నాయుడు తలారి మాధవ, ఆ క్కులప్ప తదితరులు పాల్గొన్నారు.